ఘనంగా రంజాన్ వేడుకలు

రంజాన్ పండుగను శనివారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం వేడుకలు వైభవంగా జరిపారు. ముస్లింలు వేకువజామునే స్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి ఆయా మసీదుల్లో, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పవిత్రతను మత గురువులు వివరించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలు పుకున్నారు. అనంతరం చిన్నారులు, యువకులు, మతపెద్దలు పేదలకు నగదు దానం చేశారు. ఇళ్లల్లో సేమియాల విందులు ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి ఈద్గాలో నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు


ముదిగొండ: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు


వైరా: ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్


కల్లూరురూరల్: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య


ఎర్రుపాలెంలోని ఈద్గాలో..


తల్లాడ: మసీదులో..


ముదిగొండ: ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు


బోనకల్: ముష్టికుంట్లలో..


మధిర: నమాజ్ చేస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి, ముస్లింలు


చింతకాని: లచ్చగూడెంలో ప్రార్థన చేస్తున్న ముస్లిం సోదరులు


సత్తుపల్లి ఈద్గాలో శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ మట్టా దయానంద్


మధిర: స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


కారేపల్లి: జామే మసీదులో..


ఏన్కూరు: తిమ్మారావుపేటలో..



వైరారూరల్: ఖానాపురం ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు


కొణిజర్లలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు


పెనుబల్లి: ఈద్గా వద్ద ప్రార్థన నిర్వహిస్తున్న ముస్లింలు

క్లుప్తంగా

ఇంటింటికీ సేమియా పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలో 18వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలీ ఆధ్వర్యాన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా ఇంటింటికీ సేమియాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, చిత్తలూరి ప్రసాద్, షఫి పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


మందులు అందిస్తున్న జెడ్పీటీసీ తిరుపతి కిషోర్

చింతకాని: పశువులకు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్ తెలిపారు. మండలంలోని చినమండవ గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి దళితబంధు ద్వారా మంజూరైన గేదెలకు పలు రకాల వ్యాధులకు చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు ఏదైనా వ్యాధి సోకితే వెంటనే పశువైద్యశాలకు తీసుకొచ్చి చికిత్స చేయించాలన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు ఉప్పు శ్రీహరి, వెటర్నరీ అసిస్టెంట్ రాజేష్, సిబ్బంది మణి, గోపాలమిత్రలు రాము, శౌరి తదితరులు పాల్గొన్నారు.

200 రోజులు పని దినాలు కల్పించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సంఘం నాయకులు

ముదిగొండ: ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలని జిల్లా ఏఐపీకేఎంఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ శివలింగం, బందెల వెంకయ్య అన్నారు. శనివారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయకార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో పమ్మిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని ఎన్నో కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధిహామీ కూలీల రోజువారి వేతనం కనీసం రూ.600 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు రెంటాల యాదగిరి, డివిజన్ నాయకులు చిర్రా బిక్షం, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గుమ్మా రోశయ్య

వైరా: వైరాలో గుమ్మా రోశయ్య యూత్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలన్నారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కారుకొండ బోసు, గమ్మా వెంకటేశ్వర్లు, కుక్కల నరసింహారావు, పిల్లుట్ల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి కిషోర్, షేక్ యూసఫ్ ఖాన్, ఏదునూరి అప్పారావు, అఖిల్, చంద్రశేఖర్, నితీష్, షాజీద్, గోపీనాద్, గోపీచంద్, ప్రశాంత్, జాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య రవ్వా శ్రీహరి మృతిపై సంతాపం

సత్తుపల్లిటౌన్: తెలుగు, సంస్కృత భాషల్లో అపార ప్రావీణ్యం కలిగిన పండితులు ఆచార్య రవ్వా శ్రీహరి మృతిపై సత్తుపల్లి సృజన సాహితీ సమాఖ్య శనివారం సంతాపం తెలిపింది. ఉస్మానియా, కేంద్రీయ విశ్వ విద్యాలయాలలో ఆచార్యుడిగా ద్రవిడ యూనివర్సిటీ ఉపకులపతిగా శ్రీహరి విశేష సేవలందించారని సృజన నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.రామకృష్ణ, బి.మధుసూదన్‌రాజు, ఆడమ్స్, పి.నాగేశ్వరరావు, పిచ్చయ్య, కిషోర్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయండి

– మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్


సత్తుపల్లి రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సంభాని

సత్తుపల్లిరూరల్/తల్లాడ/కల్లూరురూరల్: ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యాన సోమవారం ఖమ్మంలో చేపడుతున్న నిరుద్యోగ నిరసన ర్యాలీలో విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెపాల్సిన అవసరముందన్నారు. ఈసమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్‌రాజుతో పాటు గోళ్ల అప్పారావు, వెంకటేశ్వరరావు, కృష్ణ, కోటేశ్వరరావు, రాజేష్, శివ, నరేంద్ర, బాబురావు పాల్గొన్నారు. అలాగే, ర్యాలీని విజయవంతం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ఓ ప్రకటనలో కోరారు. కాగా, ర్యాలీకి అధిక సంఖ్యలో తరలిరావాలని కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.

ర్యాలీకి తరలిరండి..


కొణిజర్ల : మాట్లాడుతున్న రామ్మూర్తినాయక్

వైరా/కొణిజర్ల/ఏన్కూరు/కారేపల్లి: ఖమ్మంలో సోమవారం నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీకి టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని.. ఈ ర్యాలీలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామ్మూర్తి, కట్ల రంగారావు, ఏన్కూరు మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సర్పంచ్ సూరంపల్లి రామారావు పిలుపునిచ్చారు. వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లిల్లో శనివారం వారు మాట్లాడుతూ.. ఉద్యోగాలు భర్తీ చేయకపోగా.. కొన్ని పరీక్షలు నిర్వహించినా ప్రశ్నపత్రాల లీకేజీతో నిరుద్యోగులకు పాలకులు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ మేరకు నిర్వహిస్తున్న ర్యాలీకి యువత, నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సమావేశాల్లో నాయకులు వేముల కృష్ణప్రసాద్, పాశం శ్రీనివాసరావు, లచ్చి రాం నాయక్, మాలోత్ నర్సింహారావు, కట్ల నాగరాజు, సంతోష్, రాముడు, రంగారావు, రత్తయ్య, వీరబాబు, పగడాల మంజుల, ధరావత్ భద్రునాయక్, పోలగాని శ్రీనివాసరావు, గడ్డం వెంకటేశ్వర్లు, అజ్మీరా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేద్దాం..


ఎర్రుపాలెం : మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: ఖమ్మంలో సోమవారం జరగనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీకి తరలివెళ్లి జయప్రదం చేద్దామని కాంగ్రెస్ ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శీలం ప్రతాప్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడగా నాయకులు బండారు నర్సింహారావు, కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనరసయ్య, సగ్గుర్తి వెంకటనారాయణ, యన్నం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్డీ ఆవిర్భావ దినోత్సవం


సత్తుపల్లిరూరల్: పార్టీ జెండాను ఎగురవేస్తున్న రవి

కొణిజర్ల/ బోనకల్/ సత్తుపల్లిరూరల్: నిరుపేద అణగారిన వర్గాలకు అండగా పోరాడేందుకే నక్సల్బరీ ఉద్యమం పుట్టిందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు షేక్ ఖాసీం, న్యూడెమోక్రసీ ఖమ్మం సబ్‌డివిజన్ నాయకుడు ఎం.గిరి, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రవి అన్నారు. సీపీఐ (ఎంఎల్) ఎన్డీ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొణిజర్లలోని గుబ్బగుర్తి, రామనరసయ్యనగర్‌లో, సత్తుపల్లిలోని స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో, బోనకల్‌లో జెండా పండుగలు నిర్వహించారు. సీనియర్ నాయకులు ఉప్పెర్ల మంగపతిరావు, బానోత్ కిషన్‌లు జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్క్సిస్టు ఉపాధ్యాయుడు లెనిన్ జన్మదినం రోజున ఈ పార్టీ ఏర్పడిందన్నారు. ఎన్నో ఒడుదుడుకుల మధ్య, వందలాది మంది విప్లవ వీరుల బలిదానాలతో ఏర్పడిన పార్టీ పేదల కోసమే పోరాడుతుందన్నారు. వారి ఆశయ సాధనకు తుది వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పఠాన్ ఖాసీం ఖాన్, బానోత్ కిషన్, నాగేశ్వరరావు, లచ్చన్న, బాబు, బాషా, శ్రీనివాసరావు, బాబు, పెంటయ్య, నాగేశ్వరరావు, పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, మంద రామారావు, రాము, బాస్కరరావు, లక్ష్మయ్య, రవి, వీరబాబు, శ్రీను, గోపి, పార్టీ డివిజన్ నాయకులు గంటా శ్రీనివాస్, భారత కార్మిక సంఘాల సమైఖ్య ఐఎస్టీయూ జిల్లా నాయకులు ఎ.శరత్, మండల కార్యదర్శి తాటి రాజు, కందిమళ్ల నాగప్రసాద్, భాస్కర్, శ్రీను, నారాయణ, విశ్వనాధం, కృష్ణ, హనుమంతు, చెన్నారావు, సత్యం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..


బాలుడికి రూ.50 వేల నగదును అందజేస్తున్న సంస్థ సభ్యులు

బోనకల్: మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్‌లో గత 2 నెలలుగా చర్మవ్యాధితో బాధపడుతున్న ఉడుగుల ప్రశస్తరత్నంకు 'మిషైల్ మ్యామ్ హెల్పింగ్ హ్యాండ్స్'సంస్థ రూ.50 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, వీఆర్‌పురం మండలం, రేఖపల్లి గ్రామానికి చెందిన ఉడుగుల కరుణాకర్-నిర్మల దంపతుల కుమారుడు ప్రశస్తరత్నంకు చిన్నతనం నుంచే స్టీవెన్ జాన్సన్ సిండ్రోమ్ అనే చర్మవ్యాధి రావడంతో తల్లిదండ్రులు విరాళాలు సేకరించి బాలుడికి వైద్యం చేయించుతున్నారు. విషయం తెలుసుకున్న సంస్థ సభ్యులు ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలిచారు.

కుట్టు మిషన్ వితరణ


నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వైరా: వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ సభ్యుడు లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు కుమార్తె లయన్ నాగ మేఘన పుట్టిన రోజు సందర్భంగా శనివారం వైరాకు చెందిన నిరుపేద మహిళ ఉషారాణికి కుట్టుమిషన్, దివ్యాంగురాలికి వీల్ చైర్ వితరణగా అందించారు. అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాం బాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్ రాయ్, ఉండ్రు వరలక్ష్మి, గోపి తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథంకు పలువురి నివాళి

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెం ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్టా జగన్నాధం మృతికి ఎంపీపీ గోసు మధు సంతాపం తెలిపారు. శనివారం జగన్నాధం మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, రాయల పుల్లయ్య, చల్లగుండ్ల సురేష్, కొనకంచి మోష, సురభి వెంకటప్పయ్య, కనగంటి రావు, ఇజ్జగాని శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

మడుపల్లిలో నరేంద్ర స్వామి ఆలయం..


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శీలం విద్యాలత - వెంకటరెడ్డి దంపతులు

మధిర: మండలంలోని మడుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజ నరేంద్ర స్వామి ఆలయంలో ఆలయ పునర్నిర్మాణ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యశ్యామల యాగం చేశారు. 30 మంది వేద పండితులు నిర్వహించిన ఈ యాగం పూజల్లో 50 మంది దంపతులు పీటలపై కూర్చున్నారు. ఎన్నారై శీలం భరత్ రెడ్డి, సౌజన్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని భరత్ రెడ్డి తల్లిదండ్రులు, మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, భరత విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి, లింగారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, ఎదురు గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో సాయిబాబా మందిరం..


బాబా మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కారేపల్లి: కారేపల్లిలోని శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో ఆలయ 24వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీవిఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయస్వామి దేవాలయం, ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం, ముత్యాలమ్మతల్లి ఆలయం, బొడ్రాయి గ్రామ దేవతలను అలంకరించి, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు, బృందావన మధు, సాయి భరత్ దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం 23న సాయిబాబాకు 108 కలశాలతో పలు పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకుడు నాగసాయిశర్మ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, సారయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, వెంకన్న, శ్రీను, సమ్మయ్య, కృష్ణ, పండరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్యాయం చేయొద్దు..



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు

పెనుబల్లి : అనాథలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల ఆదాయధృవీకరణ పత్రాల జారీలో రెవెన్యూ అధికారులు ఉదారత చూపాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం కింద లబ్ధి పొందడానికి మండలంలోని అనేకమంది చిన్నారులు ఆదాయధృవీకరణ పత్రాలకోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి సహాయం పొందడానికి రెవెన్యూ అధికారులు నిబంధనల పేరుతో అడ్డంకులు సృష్టించవద్దన్నారు. అర్హులైన ప్రతీ ఒక్క అనాథ పిల్లలకు ఆదాయపత్రాలు మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మామిళ్ల వెంకటేశ్వర్లు, సింగిశాల ప్రసాద్, రామచందర్‌రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కు.ని చికిత్స


వీధి కుక్కకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యుడు శ్రావణ్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ(కు.ని) శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కుక్కల సంతతి పెరగకుండా ఐదు ప్రత్యేక బృందాలు పట్టణంలోని కుక్కలను పట్టుకొని వేంసూరురోడ్డులోని జంతు జనన నియంత్రణ కేంద్రంలో వైద్యాధికారులతో కు.ని చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యుడు ఎస్.శ్రావణ్ మాట్లాడుతూ.. ఈ కుక్కలను గాలంతో పట్టుకుని వాటికి మత్తు ఇంజక్షన్లు ఇచ్చి సంతానం పెరగకుంటా ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 45 కుక్కలను పట్టుకొని 25 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ అనంతరం ఆ కుక్కలను మార్కింగ్ చేసి వీధుల్లోనే వదలటం జరుగుతుందన్నారు.